అతని ధనము నుండి నీకు సరిపోయే మరియు మీ పిల్లలకు సముచితమైన రీతిలో సరిపోయేటంత తీసుకో

ఉమ్ముల్ ము’మినీన్ (విశ్వాసుల మాత) ఆయిషా రదియల్లాహు అన్హా ఉల్లేఖనం: “అబూ సూఫ్యాన్ (రదియల్లాహు అన్హు) భార్య అయిన హింద్ బింత్ ఉత్బాహ్ (రదియల్లాహు అన్హా) రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు వచ్చి ఇలా అన్నది: “ఓ రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం)! (నా భర్త) అబూ సూఫ్యాన్, నిశ్చయంగా ఒక పిసినారి. అతను నాకు మరియు నా పిల్లల ఖర్చులకు తగినంత జీవనోపాధి (పైకాన్ని) ఇవ్వడు, అతనికి తెలియకుండా నేను అతని ధనము నుండి తీసుకునేది తప్ప. అలా చేయడంలో నాపై ఏదైనా దోషం ఉందా?” దానికి
రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: “"అతని ధనము నుండి నీకు
సరిపోయే మరియు మీ పిల్లలకు సముచితమైన రీతిలో సరిపోయేటంత తీసుకో." [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

హింద్ బిన్తె ఉత్బా (రదియల్లాహు అన్హా) తన భర్త అబూ సుఫ్యాన్ (రదియల్లాహు అన్హు) గురించి ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)ను అడిగారు; ఆమె ప్రవక్త (స) కు అతని గురించి వివరించినారు - అతనొక పిసినారి అని, తన సంపదను ఎంతో ప్రేమిస్తాడని, తనకు, తన పిల్లల ఖర్చులకు తగినంత ధనం ఎప్పుడూ ఇచ్చేవాడు కాడని, అతనికి తెలియకుండా అతని ధనము లోనుండి కొంత తీసుకుంటే తప్ప తమ ఖర్చులు తీరేవి కావని. అలా చేయడంలో తనపై ఏమైనా పాపము ఉంటుందా అని. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా జవాబిచ్చారు, "అతని సంపద నుండి నీకు మరియు నీ పిల్లలకు సాధారణంగా సరిపోతుందని భావించే మొత్తాన్ని తీసుకోండి, అతనికి తెలియకుండానే కూడా."

http://www.sunnah.global/hadeeth/te/show/2965